విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 7
సోమవారం, 8, డిసెంబర్ 2025

విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

నాతవరం ఎస్ఐ తారకేశ్వరరావు

విశాలాంధ్ర-నాతవరం: నేటి ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాలకు పరిమితమై తర్వాత చరవానిలతో ఆడుకుంటున్న కాలంలో, విద్యార్థులు మానసిక ఉల్లాస ఆనందాన్ని పొందలేకపోతున్నారని అంటున్నారు. దీనిపై నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వై. తారకేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపి నాతవరం మండలంలో అనేక పాఠశాల విద్యార్థులకు, మరియు పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు విద్యార్థులకు నాతవరం మండల కేంద్రంలో ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్ నందు ఆదివారం వాలీబాల్, షటిల్, కోకో, బ్యాట్మింటన్, క్రికెట్ వంటి క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ క్రీడల్లో అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల యొక్క క్రీడా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం ద్వారా మానసికంగా దృఢంగా ఉంటారని, చదువు పట్ల ఆసక్తి చూపుతారని నాతవరం ఎస్సై అన్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని, మండలంలో విద్యార్థులు క్రీడల పైన కానీ, ఉద్యోగ అవకాశాల పైన కానీ మెరుగైన సంకల్పం ఉన్న వారికి తగిన సహాయ సహకార నిధిస్తామని ఎస్సై అన్నారు...

సెజ్ కాలనీ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : సెజ్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలో దిబ్బపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం పరిపాలనలో దేశం , రాష్ట్రం కూడా అభివృద్ధిని సాధిస్తున్నాయన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు , బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న సేవలను అభినందించారు. అంగన్వాడీల బలోపేతం,నూతన భవన నిర్మాణాలు, ఆధునీకరణ దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు , కూటమి నాయకులు బైలపూడి శ్రీరామదాసు, ద్వారపురెడ్డి బాబ్జి, రాజాన విజయ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు .

రోడ్డు ప్రమాదంలో టీడీపీ నాయకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ గంపల చినరాజు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలయ్యారు. చినరాజుకు కాలు విరిగి కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆయనను తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు ఏడిద సురేష్, ముంజులూరి దుర్గాప్రసాద్ పరామర్శించారు. చినరాజుకు జరిగిన ప్రమాదంపై సమాచారం తెలుసుకున్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఆపరేషన్ చేయించారని సురేష్, దుర్గాప్రసాద్ తెలిపారు.

మహారాజా బ్యాంక్ నూతన శాఖ

ప్రారంభోత్సవానికి స్పీకర్ అయ్యన్నకు ఆహ్వానం

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్' 11వ శాఖ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిందిగా కోరుతూ బ్యాంక్ ప్రతినిధులు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని ఆహ్వానించారు. ?ఆదివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు ఎన్. సత్యనారాయణ, ఎం. మురళీకృష్ణ వర్మ, డిప్యూటీ మేనేజర్ బి. రామచంద్ర రాజులు స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ?ఈ నెల 15వ తేదీన (సోమవారం) ఉదయం 10:55 గంటలకు నర్సీపట్నం మెయిన్ రోడ్, రామారావు పేటలో బ్యాంక్ నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందని వారు స్పీకర్ కు వివరించారు.

హిందూ సమాజాన్ని చైతన్యపరిచాలి

విశాలాంధ్ర-వి.మాడుగుల: హిందూ సమాజాన్ని చైతన్యపరిచి దేశాన్ని సమైక్యంగా ఉంచి ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వగురువుగా చేయాలన్న సంకల్పమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధాన ఉద్దేశ్యమని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భయ్యా వాసు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి కావచ్చిన సందర్భంగా మాడుగుల గ్రామం శతకం పట్టు ప్రాంగణంలో స్థానిక సంఘ పరివార్ సభ్యుల సారథ్యంలో హిందూ సమ్మేళనంలో ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య, దీన్ దయాల్ శర్మ ఇంకా పలువురి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీస్వామి విష్ణు దేవానంద సరస్వతి హిందువుల సమైక్యత గురించి కట్టుబాట్ల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, వాలంకి శ్రీను మాస్టర్, మండల సత్యజిత్‌రాయ్(సతీష్), పుట్టా మురళీకృష్ణ, సంఘ పరివార్ సభ్యులు పాల్గన్నారు.

పేకాట శిబిరం పై దాడి, ఐదుగురు అరెస్ట్

విశాలాంధ్ర-రావికమతం : మండలం గుడ్డిప గ్రామ శివారు లో పేకాట శిబిరం పై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులో కి తీసుకున్నామని రావికమతం ఎస్ ఐ రఘువర్మ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాలు మేరకు గుడ్డిప శివారులో శనివారం రాత్రి 10 గంటల సమయంలో పేకాట ఆడుతు న్నట్టు అందిన సమాచారం మేరకు సిబ్బంది దాడి చేయగా వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను అదుపులో కి తీసుకున్నామని వారి నుంచి మూడు సెల్ ఫోన్లు, రెండు బైక్ లుతో పాటు రూ 23 వేల 560 నగదు స్వాధీనం చేసు కొని వీరిపై కేసు నమోదు చేసి నట్టు ఎస్ ఐ రఘు వర్మ పేర్కొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్సై పురుషోత్తం



విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పెసెస్ డిగ్రీ కళాశాల, జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవ శిబిరంలో భాగంగా మండలంలోని అరట్లకోట గ్రామంలో మాదక ద్రవ్యాలకు నో చెప్పండి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థి, యువత సన్మార్గంలో నడవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ధూమ పానం, మధ్యపానం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య భారత నిర్మాణానికై కృషి చేయాలని, సరైన ప్రణాళికతో లక్ష్యసాధనలో విద్యార్థులు విజయపథంలో దూసుకుపోవాలని అన్నారు. వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్.ఎస్.ఎస్. ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, ప్రోగ్రాం ఆఫీసర్ పి.భాస్కరరావు, కుందూరు కుమార్, వేముల వెంకటేశ్వరరావు, తుమ్మల గణేష్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ ప్రారంభం

విశాలాంధ్ర-పాయకరావుపేట : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ అవర్స్ ప్రారంభించారు. ఈనెల 6వ తేదీ నుండి వచ్చే ఏడాది మార్చి 16వ తేదీ వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు, ఆదివారాలు ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తారని మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు.

023

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి, ప్రజల్ని మోసగిస్తున్న కూటమి

సిపిఐ రాష్ట్ర నాయకులు బాలేపల్లి

విశాలాంధ్ర-నాతవరం: కూటమి ప్రభుత్వం అబద్దాలు చెప్పి అధికారం చేపట్టి, సుమారు 18 నెలలుగా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని సిపిఐ రాష్ట్ర నాయకులు బాలేపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి చిన్నయ్య నాయుడులు అన్నారు. ఆదివారం పెద్ద జగ్గంపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రజలకు చేసింది ఏమీ లేదని మోసగించడం తప్ప, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం తప్ప చేసేది ఏమీ లేదని, అన్నదాత సుఖీభవ పేరుతో 20,000 ఇస్తానని చెప్పి దఫా దఫాలుగా సగం మాత్రమే ఇచ్చారని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతున్నారని ఇది పచ్చి మోసం అన్నారు. 50 సంవత్సరాలకే పెన్షన్ అని చెప్పి ప్రజలను మోసగించడం కాదా, తల్లికి వందనం పేరుతో ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేసి స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని అన్నారు. ఇప్పుడేమో స్మార్ట్ మీటర్లు పెడుతున్నారు దీనికి సమాధానం ఏమి చెబుతారని కూటమి నాయకులును ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగా అమ్మకానికి, లీజులుకి ఇస్తే ఊరుకోమని రానున్న రోజుల్లో పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది. మరి ముఖ్యంగా నాతవరం మండలంలో సచివాలయాలలో ఉద్యోగులు లేరని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, నాయకులు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కు ఆనాడు లేచిన నోరు ఈనాడు ఎందుకు లేవలేదని రాష్ట్రంలో అనేక తప్పులు జరుగుతుంటే ఎందుకు ప్రశ్నించలేదని మీకు పౌరుషం రాలేదా అంటూ చిన్నయ్య నాయుడు విమర్శించడం జరిగింది. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే త్వరలోనే రాష్ట్రం మొత్తం చుట్టుముట్టి పోరాటం చేసి ఉద్యమిస్తామని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల మహిళ నాయకురాలు భవాని, ఇరటా అప్పారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పశుగ్రాసం కొరతతో పాడి రైతులు ఇబ్బందులు

విశాలాంధ్ర-కేకోటపాడు: ప్రభుత్వం యూరియాను పూర్తిస్థాయిలో నియంత్రించడంతో పశుగ్రాసం పెంచే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా చల్లకపోవడంతో పశువులకు ప్రధాన పచ్చి మేత అయిన శైలేజ్ గడ్డి మొక్క దశలోనే పూత పూసి ఏపుగా పెరగడం లేదు . గ్రామాల్లో శైలేజ్ గడ్డిని ఫారం గడ్డి అని పిలుస్తారు. ఈ ఫారం గడ్డి కోసిన ప్రతిసారి యూరియా వేస్తేనే తప్ప ఏపుగా పెరిగే అవకాశం ఉండదు. యూరియా సకాలంలో వేసినట్లయితే సుమారుగా రెండు నెలలకు ఒకసారి కోతకు వస్తూ ఉంటుంది. యూరియా వెయ్యకపోవడంతో నాటిన చిరు పిలకలు అలాగే ఉండి మొక్క దశలోనే పూత పూస్తూ ఉన్నాయి. యూరియా వేస్తే ఈ పారం గడ్డి సుమారుగా నాలుగు లేక ఐదు అడుగుల వరకు పేరుగుతూ ఉంటుంది. కానీ ఇప్పుడు రెండు అడుగుల వరకు కూడా పెరగటం లేదు . ఈ పరిస్థితుల్లో పశువులను ఎలా పెంచాలో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు. పశువులకు మేతగా ఫారం గడ్డి వేస్తేనే పాలిచ్చే పరిస్థితి ఉంది. గతంలో ప్రతి రైతు చెరకు సాగు వేయడం వలన అందులో వచ్చే పిలకలు , చెరుకు మోసులు డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకు పశువులకు గ్రాసంగా ఉపయోగించేవారు. కొంతమంది రైతులు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి చెరుకులు తీసుకువెళ్లగా మరి కొంతమంది రైతులు బెల్లము తయారు చేసేవారు. ఆ విధంగా ఐదు నెలల వరకు పశువులకు గ్రాసం కొరత తీరేది. ఇప్పుడు చెరకు సాగు పూర్తిగా విస్మరించడంతో రైతులకు పశుగ్రాసం కొరత ఏర్పడింది. అంతేకాకుండా గతంలో ఎన్ని పశువులు ఉన్న ఖాళీ బీడు భూముల్లో మేత మేసేవి. ప్రస్తుత పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న బీడు భూములు కనిపించడం లేదు. పశువులను కళ్లాల వద్దనే ఉంచి పోషిస్తున్నారు . ప్రతి రైతుకు రెండు లేక మూడు పాడి పశువులు ఉంటున్నాయి. రైతులు వారికున్న పొలంలో ఒక మూలన కేవలం పశువుల మేత కోసమే ఫారం గడ్డి పెంచుతున్నారు . గతంలో యూరియా లభ్యం కావడంతో పశువుల మేతకు ఇబ్బందులు ఉండేవి కావు. ప్రస్తుతం ఫారం గడ్డిని పెంచలేని పరిస్థితి వస్తుంది. మండలంలో 90 శాతం మంది ప్రజలు ఈ గడ్డి పైనే ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం పశుగ్రాసం పెంచుకోవడానికి యూరియాని సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ఏపి గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం నర్సీపట్నం ఎన్‌జీవో భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కోటవురట్ల తాలూకా ప్రెసిడెంట్ కె.వి రమణ , అసిస్టెంట్ ఎన్నికల అధికారి నక్కపల్లి యూనిట్ ప్రెసిడెంట్ కే శ్రీనివాసరావు , అనకాపల్లి అడ్‌ఆక్ కమిటీ మెంబర్ పి. దాలినాయుడు అబ్జర్వర్ వ్యవహరించారు.15 మంది సభ్యులతో కూడిన అసోసియేషన్ కమిటీ ఎన్నికల్లో 15 నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నికలు ఏకగ్రీవయ్యాయి. నూతన ప్రెసిడెంట్ గా సిహెచ్ శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ సిహెచ్.సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్లుగా పి.చిరంజీవి, ఆర్. రామచంద్ర రావు, టిఎస్ఎన్. నాగరాజు, కే .రవికిరణ్, కే.రాధాకుమారి , సెక్రటరీగా వై.కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. రాజశేఖర్ , జాయింట్ సెకరెటరీలు కే. శ్రీనివాస్, ఎం .శ్రీనివాసరావు , పి.నూకరాజు , ఏహెచ్వి .సురేష్, కే.రామలక్ష్మి, ట్రెజరీగా శేషుకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని ఎన్నికల అధికారి తెలిపారు.

1981-82 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-మునగపాక: మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 1981-82 సంవత్సరములో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వాడ్రాపల్లి శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. అలాగే 43సంవత్సరాలుగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఆత్మీయ సమావేశం చేసుకున్నారు.ఎక్కడెక్కడో ఉండి ఒక చోటికి చేరి ఒకరినొకరు పలకరించి పలకరించి పోయారు.చిన్ననాటి చిలిపి శ్రేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏరా పిల్లలు ఎలా ఉన్నారు,ఏమి చేస్తున్నారు.ఆరోగ్యం ఎలా ఉంది అని కుశల ప్రశ్నలతో ముచ్చటించుకున్నారు.విద్య నేర్పిన గురువులను ఆట పట్టించిన వైనాన్ని నెమరు వేసుకున్నారు.స్నేహమేరా జీవితం,స్నేహమేరా శాశ్వతం అంటూ పాటల పాడుకున్నారు.విద్య నేర్పిన పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలని నిర్ణయించుకున్నారు.మనతో చదువుకున్న కుటుంబాల పిల్లలకు ఇబ్బందులు ఉంటే వారికి సాయం చేయాలని ఆకాంక్షించారు.2027 నాటికి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో భారీ స్థాయిలో బ్యాచ్ వేడుకలు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆడారి మహేష్,మళ్ల రాము, యల్లపు గోవిందా,శరగడం జగ్గప్పా రావు,పెంటకోట సూర్యనారాయణ, వెలగా కోటేశ్వరరావు,మళ్ల రామ జగన్నాథం, జివి రామారావు,పీవీఎస్ఎస్ రాజు,దాడి శ్రీనివాసరావు, మద్దల రాజబాబు,దొడ్డి వెంకట రామారావు, బొడ్డేడ భరణి,బుద్ధ విశ్వనాథం, పంతులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొల్లు లో దుర్గాదేవి ఘట్టాలు ఊరేగింపు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో పెనుగొల్లు గ్రామంలో దుర్గా దేవి ఘట్టాల ఊరేగింపు నిర్వహించారు. దుర్గాదేవి భవాని మాలధారణ భక్తులు ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళా భక్తులు అమ్మవారు ఘట్టాలను తోపాటు సారెను ఊరేగించి దుర్గాదేవికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో భక్తులు హాజరయ్యారు.

గుంతల రోడ్లకు గుడ్ బై...

చింతపాక-పెదమదిన రోడ్డు కు మోక్షం...

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలం లోని ఎర్రవాయి ప్రాంతం నుండి మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా ఉన్నటువంటి చింతపాక పెదమదిన రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. పల్లెల్లో గుంతల రోడ్డులకు గుడ్ బై చెప్పాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నాబార్డ్ నిధులనుండి రూ.కోటి రూపాయల నిధులు విడుదల చేయడంతో రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తి చేయడం జరిగింది. రోడ్డు నిర్మాణంలో నాణ్యతను, పురోగతిని పరిశీలించేందుకు ఆదివారం పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ శాఖ అధికారులు శ్రీహరి, ఇంద్రాణి లు రోడ్డు నిర్మాణంలో నాణ్యతలో ఏమాత్రం రాజీ లేకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్కు సూచించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చింతపాక గ్రామ సర్పంచ్ గొలజాన శ్రీను, టిడిపి గ్రామ అధ్యక్షులు కలిమి శ్రీను లు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం చేపడతానని ఇచ్చిన హామీ మేరకు సకాలంలోనే రోడ్డు పనులు పూర్తి చేసిన స్థానిక శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయి పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన దిబ్బిడి హైస్కూల్ విద్యార్థి



విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని డిబ్బిడి గ్రామంలో ఉన్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థి పల్లి ప్రసాద్ 400 మీటర్లు పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. సమగ్ర శిక్షా - సహిత విద్యా విభాగం అనకాపల్లి మరియు రాష్ట్ర పారా స్పోర్ట్స్ విభాగం నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రథమ స్థానం సాధించడం మెడల్, ప్రశంసా పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి అప్పారావు, నితిన్ ఫౌండేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ పాఠశాల ఉపాధ్యాయులు అప్పలరాజు మాట్లాడుతూ త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించు క్రీడా పోటీలకు తమ విద్యార్థి హాజరుకానున్నాడని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యారావు తోపాటు ఫిజికల్ డైరెక్టర్ శంకర్, కృష్ణ ప్రసాద్ మరియు అధ్యాపక సిబ్బంది ప్రసాద్ ను అభినందించారు.

నర్సీపట్నంలో 'సిఎంఆర్' నూతన జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం..

సామాన్యుడికి చేరువ కావడమే లక్ష్యం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-నర్సీపట్నం: సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని అందుబాటులోకి తేవడమే సిఎంఆర్ సంస్థ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సిఎంఆర్ జ్యువెలరీ' భారీ షోరూమ్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి దంపతులు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో 'సిఎంఆర్' అంటే ఒక బ్రాండ్ అని, అంతకుమించి అది ప్రజల 'నమ్మకం' అని కొనియాడారు. ఉభయ రాష్ట్రాల్లో కలిపి 45 వస్త్ర దుకాణాలతో పాటు, ఇది 14వ జ్యువెలరీ షోరూమ్ అని తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు బంగారం కొనాలంటే పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా సిఎంఆర్ యాజమాన్యం ధరలను నిర్ణయించడం అభినందనీయమన్నారు. మన నర్సీపట్నంలో ఇంతటి భారీ షోరూమ్ ఏర్పాటు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు పొందారని అయ్యన్న ప్రశంసించారు. గతంలో నర్సీపట్నంలో శిథిలావస్థలో ఉన్న శ్మశాన వాటికను చూసి చలించిపోయిన వెంకటరమణ, సుమారు రూ. 30 లక్షలు వెచ్చించి దానిని పార్కులా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. సాధారణంగా గుడులకో, బడులకో విరాళాలు ఇస్తారని, కానీ అన్ని వర్గాల వారికి ఉపయోగపడే శ్మశాన వాటికను అభివృద్ధి చేయడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో విద్యా సంస్థలు, ఆసుపత్రుల నిర్మాణానికి సాయం చేసి పేదలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన సిఎంఆర్ యాజమాన్యాన్ని కోరారు. సిఎంఆర్ అధినేత వెంకటరమణ అనంతరం సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ.. నర్సీపట్నం ప్రజలు బంగారం కొనుగోలు కోసం విశాఖపట్నం వెళ్లే అవసరం లేకుండా, ఇక్కడే అన్ని హంగులతో భారీ షోరూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే తరాలకు నచ్చే విధంగా లేటెస్ట్ డిజైన్స్, తక్కువ తరుగు, రీజనబుల్ ధరలతో 916 కేడీఎం బంగారాన్ని అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రత్యేకంగా వెండి విభాగాన్ని (సిల్వర్ వింగ్) కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ షోరూమ్ ద్వారా స్థానికంగా సుమారు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలమురి బంగారు రాజు, సిఎంఆర్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర-చోడవరం: మండలంలోని లక్ష్మీపురం గ్రామం, రైతు భరోసా కేంద్రంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ప్రారంభించారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు దళారులను మధ్యవర్తులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. రైతాంగానికి ప్రభుత్వం ధాన్యం గిట్టుబాటు ధర కల్పిస్తోందని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతాంగాన్ని చైతన్య పరచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూతనాథ్ నాని కుమార్, మాజీ సర్పంచ్ ఎస్. సత్యారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ..

అనకాపల్లి-తిరుమలకు పాదయాత్ర చేస్తున్న 11 మంది గోవిందలు

విశాలాంధ్ర-అనకాపల్లి: గవరపాలెం గంగిరేమి చెట్టు శతకం పట్టు రోడ్డు వద్ద నున్న దాడి నాయుడు స్వగృహం నుండి టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దాడి రత్నాకర్ తిరుమల తిరుపతి దేవస్థానానికి నడిచి వెళ్తున్న గోవిందుల పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో 11 గోవిందలు అనకాపల్లి నుండి దాడి నాయుడు, యల్లపు వెంకట రమణాజి, చింతల హేమంత్, వడిసిల నవీన్, అనకాపల్లి మండలం సీతానగరం నుండి దాడి కార్తీక్, విశాఖ నుండి వేగి కోటేశ్వరరావు, వేగి సూర్యరావు, చింతల అగ్రహారం నుండి బిశెట్టి జగదీష్, మునగపాక మండలం వాడ్రా పల్లి నుండి పిల్లి సూర్యనారాయణ, బుద్ద సత్యనారాయణ, మళ్ళ త్రినాధరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ. పాదయాత్ర చేయడం అదృష్టం అన్నారు . ఆ శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులు వీరందరి మీద ఉండాలని కోరారు. అనంతరం గవరపాలెం గౌరీ పరమేశ్వరులను, ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకంబిక నువ్వు దర్శించుకుని విశ్వశాంతి కోరుతూ గాంధీ నగరంలో జరుగుతున్న చండీ యాగాన్ని చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి వేద పండితులు ఆశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా రామాచార్యులు మాట్లాడుతూ పాదయాత్ర చేస్తున్న గోవింద్ లకు ఆ చండీ మాత అనుగ్రహం కలగాలని వీరి యాత్ర విజయవంతం కావాలని తెలిపారు. జబర్దస్త్ సత్తిపండు మాట్లాడుతూ. గతంలోనూ వీరి పాదయాత్రకు నా వంతు సహకారం అందించానన్నారు. అదేవిధంగా ఇప్పుడు కూడా నా అదృష్టంగా భావించి నా సహాయ సహకారాలు వీరికి అందిస్తానని తెలిపారు. యాగశాల నుండి యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రలో విశేషం పదిసార్లు పాదయాత్ర చేసిన 71 సంవత్సరాల పిల్లి సూర్యనారాయణ, ఆరుసార్లు పాదయాత్ర చేసిన మల్ల త్రినాదరావు , బుద్ధ సత్యనారాయణ వీరిలో ఉండడం. ఈ యాత్రకు అనూహ్యంగా విశేష స్పందన లభించింది. పాదయాత్ర చేస్తున్నవీరికి దారి పొడుగునా భక్తులు స్వాగతం పలికారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలం లోని రేవు పోలవరం కొత్త రేవు పోలవరం గ్రామాలలో ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లో పంపిణీ చేశారు . యజ్జల మునలమ్మ మూడో వర్ధంతి సందర్భంగా వారు కుమారుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో స్నేహితులు అందరూ కలిసి సుమారు 150 మందికి దుప్పట్ల అందజేశారు శీతాకాలం కావడంతో వృద్ధులకు ఎంతో ఉపయోగపడతాయని బంగారు చిట్టి తెలిపారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మరింత కొనసాగింపు జరుగుతాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కోడ లోవరాజు , స్థానిక యువకులు గనగల మధు ,దూడ నూకరాజు, గరికిన రమణ, గరికిన గోవిందు, గనగళ్ల శ్రీను ,ఎరిపల్లి మునలి, కంబాల అనిల్, చోడిపల్లి లోవరాజు బత్తిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ జ్యువెలరీ షాపింగ్ మాల్‌ని ప్రారంభించిన సినీనటి నిధి అగర్వాల్



విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : హరి హర వీరమల్లు సినిమా హీరోయిన్ నిధి అగర్వాల్ ఆదివారం నందడి చేశారు. నర్సీపట్నంలో సీఎంఆర్ జ్యువెలరీ షాపింగ్ మాల్‌ని నిధి అగర్వాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీఎంఆర్ అధినేత మావురి వెంకటరమణ జ్యువెలరీ కోసం ప్రత్యేక షాపును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిధి అగర్వాల్ వస్తోందని తెలుసుకున్న ఆమె అభిమానులు షాపింగ్ మాల్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. నిధి అగర్వాల్ వస్తోండటంతో శాంతి భద్రతలు పర్యవేక్షణలో భాగంగా పట్టణ సీఐ షేక్. గఫూర్ తమ సిబ్బందితో భద్రత చర్యలు చేపట్టారు. నటితో సెల్ఫీలు దిగడానికి అభిమానులు ఉత్సాహం చూపించారు. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE(JUNIOR DIVISION) AT YELLAMANCHILI
O.S. 134/2020
Between:
Boddu Kumari and 2 others
Plaintiffs
And
Boddu Paidithalli and others
Defendants
To,
D6:
Boddu Sanyasi Naidu,
S/o. Late Chinnodu @ Sanyasi,
aged about 43 years,Employee,
R/o Bogapuram Village,
Atchuthapuram Mandal,
Anakapalle District.
Please take notice that the above matter stands posted to Dt. 16-12-2025 for your appearance. You should appear in person or through an advocate at 10-30 A.M. on the above said date and time in the above said court. If you fail to appear on the above said date, the matter will be decided in your absence by setting you exparte.
Yellamanchili,
Dt. 06-12-2025.
(BY ORDER OF THE COURT)
P.S.R.C. PATNAIK
V. KRISHNA
Advocates for plaintiffs,
Yellamanchili.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి :2
సోమవారం, 8, డిసెంబర్ 2025

క్రీడలతో శారీరక,మానసిక ఆరోగ్యం

బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు

విశాలాంధ్ర-సబ్బవరం: శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు అన్నారు. మండలంలోని అంతకాపల్లి పంచాయితీ, ఒమ్మివానిపాలెం గ్రామంలో జనసేన నాయకుడు వల్లా రమణ సౌజన్యంతో, యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పిచ్ ను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ యువకులు క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం కలిగి ఆరోగ్యకరమైనటువంటి జీవితం గడపటానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువత చెడు మార్గం పడకుండా ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అని తెలిపారు. ఎంతోమంది పేద పిల్లలు మన ఇండియా క్రికెట్ టీములో సెలెక్ట్ అయి మంచి భవిష్యత్తును పొందుతూ ఇండియాకి ప్రపంచం లో మంచి పేరు తెస్తున్నారు. అలాగే మీరు కూడా గ్రామీణ, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చొక్కాకుల గోవింద, సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, మాజీ సర్పంచ్ రొంగలి దేముడుబాబు, సబ్బవరపు మోహన కృష్ణం నాయుడు, జనసేన నాయకులు వల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు మనోహర్ గాంధీ, చీపురుపల్లి నాయుడు, కిల్లి సూర్యనారాయణ, రొంగలి వెంకటరావు, కారుకొండ మోహన్, కారుకొండ పైడం, గొంప దేముడుబాబు, బర్ల బాబి మరియు ఒమ్మివానిపాలెం యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శిథిలమైన పాఠశాల భవనం తొలగింపు

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని లింగాల తోట కాలనీలో శిథిలమైన పాఠశాల భవనాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు సొంత నిధులతో పడగొట్టించారు. పాఠశాల భవనం శిథిలమై ఏళ్లు గడిచింది. శిథిలమైన భవనంలో పాములు చేరి సమీప ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్లు ఉపయోగించుకునేందుకు శిథిలమైన భవనం పక్కకే వెళుతున్నారని, ఎటువంటి అనుకోని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా భవన నిర్మాణాలను పడగొట్టించినట్లు యాళ్ళ వరహాల బాబు తెలిపారు. శిథిలమైన భవనం విషయాన్ని హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లామని, మంత్రి ఆదేశాల మేరకు అధికారుల అనుమతులతో భవనాన్ని కూల్చివేసినట్లు తెలిపారు. కూల్చివేసిన భవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు హెూం మంత్రి అనిత చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీశం మహేష్, జూరెడ్డి ప్రసాద్, లెక్కల గోవింద్ నాయుడు, రాజన ఆది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పాయక రావుపేట: మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ మండలంలోని గుంటపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా గుంటపల్లి గ్రామ వైసిపి నాయకులు సంతకాల సేకరణలో సేకరించిన ప్రతులను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ, పల్యాల దొర, సుంకర సురేష్ పాల్గొన్నారు.

దేశసేవలో భాగస్వామ్యమే ఎనఎస్ఎస్ లక్ష్యం

విశాలాంధ్ర-చోడవరం: మండలంలోని అంకుపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్. ఎస్. ఎస్ యూనిట్ 2 క్యాంపులో స్వచ్ఛ -ఆంధ్రా స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీధులలో చెత్త ను శుభ్రం చేసారు. విద్యార్థులను దేశసేవలో భాగ స్వామ్యం చేయడమే జాతీయ సేవా పథకం(ఎనఎస్ఎస్) ఏర్పాటు లక్ష్యమని అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ ఎస్. పరమేశ్వరి అన్నారు. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -2 ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్, పోగ్రామ్ ఆఫీసర్ బి పిచ్చమ్మ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ ఎస్ పరమేశ్వరి , మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ద్వారా ఎన్నో ఉచిత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను అభినందించి సత్కరించారు. ఈ మేరకు వాలంటీర్ల తో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ లో 28 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి. కుమార్ రాజు పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలిపారు, రిసోర్స్ పర్సన్ ఇంగ్లీషు ఉపాధ్యాయులు మల్లి బాబు గారు కమ్యూనికేషన్ స్కిల్స్ ను బోధించారు, అనంతరం మరొక రిసోర్స్ పర్సన్ డాక్టర్ సతీష్ కుమార్ విద్యార్థులు ఒత్తిడికి లోనవగూడదని, జీవితం చాలా విలువైనద నీ, ఆత్మ హత్య లు చేసుకోకూడదని తెలియజేశారు.

తన సమస్య పరిష్కరించమంటే పిచ్చోడని హేళన చేస్తున్నారు...

- కొందరు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినా ఫలితం శూన్యం...
- విజ్ఞప్తిని తన ఆటోకి బ్యానర్‌గా కట్టి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా... : - బాధితుడు ఆవేదన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన ధనంరెడ్డి సత్యారావు అనే వ్యక్తి గత నాలుగేళ్లుగా తన సమస్యను పరిష్కరించమని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు, స్థానిక తహసీల్దార్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా బుచ్చయ్యపేట మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులు తన సమస్యను పరిష్కరించకపోగా చివరకు హేళన చేస్తూ మనోవ్యధ కు గురి చేస్తూ తనకు పిచ్చోడు అనే ముద్ర వేశారని చెబుతున్న విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూసింది.. వివరాలు ప్రకారం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ ప్రకారం 160/11 లో గల భూమిని తన కుమార్తెల వివాహం నిమిత్తం, కుటుంబ ఖర్చులకోసం గ్రామానికి చెందిన కొంతమంది దగ్గర అప్పులు చేశానని ఆ అప్పులు తీర్చడం కొరకు ఆ భూమిని అమ్మకం చేయగా కొనుగోలు చేసిన వ్యక్తి చెప్పిన ప్రకారం తన భూమి ఆన్లైన్ రికార్డులో తప్పులు చూపిస్తుందని సవరణ చేయాలని తెలపడంతో తన సమస్యను పరిష్కరించాలని గత నాలుగేళ్లుగా అనేక పర్యాయాలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. తన సమస్యను పరిష్కరించమని తహసీల్దార్ కార్యాలయానికి వెళితే ఎవరు పట్టించుకోవడంలేదని కనీసం ఆ భూమి తన పేరు మీద ఉందో లేదో కూడా ఎంక్వయిరీ చేయమంటే హేళన చేస్తు పిచ్చోడిని అంటూ అందరికీ చెబుతూ నాపై ముద్రవేసి నన్ను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని గత సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేద్దామని తన సమస్య మొత్తం ఫ్లెక్సీ రూపంలో ఏర్పాటు చేసి ఆటోకు కట్టి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలని నిర్ణయించుకుని వెళ్లడంతో సమాచారం తెలుసుకున్న అధికారులు కొంతమంది నాయకులు సమక్షంలో కలెక్టర్ దృష్టిలో పెట్టొద్దని తన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఏమాత్రం చలనం లేదని బాధితుడు వాపోయాడు..

కైట్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే , వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం: కైట్స్ విద్యాసంస్థలలో ఫ్రెషర్స్ డే, వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు . జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన కైట్స్ విద్యార్థులను అభినందించి రూ. 10,000 చెక్కులను అందజేశారు . మరొక ముఖ్య అతిథిగా హాజరైన పరవాడ డియస్ పి.విష్ణుస్వరూప్ మాట్లాడుతూ చదువుతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి , డ్రగ్స్ , ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైమ్, హెల్మెట్ వినియోగం , మైనర్ డ్రైవింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో సీఐ చంద్రశేఖరరావు, సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు , కైట్స్ కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, కైట్స్ విద్యావిహార్ స్కూల్ కరెస్పాండెంట్ & డైరెక్టర్ రెడ్డి గణేష్ , కళాశాల డైరెక్టర్లు విల్లూరి ప్రసాద్, అడిగర్ల శంకరరావు, అధ్యాపక సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు